ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ, ఎన్డీఏ పాలిత 21 రాష్ట్రాలు 2029 లోగా ఉమ్మడి పౌరస్మృతిని ప్రవేశపెడతాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.
2. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత అనే అంశాలు ప్రపంచ ఆరోగ్యానికి ఎంతో కీలకమని WHO డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అదనోమ్ గేబ్రియేసస్ అన్నారు.
3. దేశ వ్యాప్తంగా ఈరోజు గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు
4. ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్ లో భారత క్రీడాకారుడు ధీరజ్ బొమ్మదేవర స్వర్ణ పతకం గెలిచి చరిత్ర సృష్టించారు.

**AMIT SHAH UCC**

బీజేపీ-ఎన్డీఏ పాలిత 21 రాష్ట్రాలు 2029 లోగా ఉమ్మడి పౌరస్మృతిని ప్రవేశపెడతాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ముంబైలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... ఇప్పటికే పలు రాష్ట్రాల్లో UCCని ప్రవేశపెట్టారని, బీజేపీ-ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో కూడా 2029లోగా ప్రవేశపెడతారని తాను విశ్వాసంతో ఉన్నట్లు తెలిపారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసి, ముస్లిం మహిళలకు సమాన హక్కులు కల్పించామని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితతో ప్రభుత్వం దేశ క్రిమినల్ న్యాయ వ్యవస్థను బలోపేతం చేసిందని , పలు రాష్ట్రాల్లో

ఒక్క ఏడాదిలోనే శిక్షల రేటు 30 శాతం పెరిగిందని తెలిపారు. మూడేళ్లలోగా న్యాయం అందేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని కూడా హోం మంత్రి వెల్లడించారు.

**NSD**

**RAJNATH BRICS SUMMIT**

న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు 2026 విజయవంతం కావడంతో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. ఈ విజయం ప్రపంచ వేదికపై చెరగని ముద్ర వేసిందని కొనియాడారు. చారిత్రాత్మక న్యూఢిల్లీ ప్రకటన కేవలం ఒక పత్రం మాత్రమే కాదని నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భారతదేశ ప్రభావాన్ని చాటిచెప్పే ఒక ప్రకటన అని అన్నారు. చారిత్రాత్మక బ్రిక్స్ సదస్సు నిన్న న్యూఢిల్లీలో విజయవంతంగా ముగిసింది. నరేంద్ర మోదీ నాయకత్వంలో , బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించిన భారత్ స్థితిస్థాపకత , ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతలు తన ప్రధాన ప్రాధాన్యతలుగా ఉద్ఘాటించిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**RAJNATH HINDI DIWAS**

హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదని , మన దేశ సంస్కృతి , నాగరికత, జీవన విలువలకు ఒక శక్తివంతమైన వ్యక్తీకరణ అని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దేశ వైవిధ్యాన్ని ఐక్యత అనే దారంతో అల్లుకునే భాష హిందీ అని రక్షణ మంత్రి జోడించారు. హిందీ భాషను పరిరక్షించి , ప్రోత్సహించాలని, జ్ఞానం, విజ్ఞానం, సాంకేతికత, ఆవిష్కరణ రంగాలలో దానిని మరింత పటిష్టం చేయాలని రాజ్ నాథ్ సింగ్ ప్రజలను కోరారు.

**NSD**

**SHAH- HINDI DIWAS**

భారత్ లో బహుళ భాషల ఉనికి దేశానికి అతిపెద్ద బలమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ఒక వీడియో సందేశాన్ని పంచుకుంటూ మంత్రి... హిందీ భాష ఏ ఇతర భాషకు పోటీ కాదని , అది జాతీయ ఐక్యతకు ఒక ముఖ్యమైన అనుసంధాన సూత్రం అని అన్నారు. వలసవాద మనస్తత్వం నుంచి విముక్తి

పొందేందుకు భాష కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. బ్రిటిష్ చట్టాలను భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత , భారతీయ సాక్ష్యాధినియమ్‌ల ద్వారా భర్తీ చేయడం కేవలం మాటల మార్పిడి కాదని , ఆత్మగౌరవాన్ని పునఃస్థాపించడమని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో హిందీతో పాటు అన్ని ఇతర భాషలు సాంకేతిక అభివృద్ధిలో స్వర్ణయుగాన్ని చూస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధ సాధనాలు భారతీయ భాషలను సులువుగా అనువదించేందుకు అవకాశాలను కల్పిస్తున్నాయని అమిత్ షా ఉద్ఘాటించారు.

**బైట్ అమిత్ షా**

**NSD**

**GANESH CHATURTI**

దేశ వ్యాప్తంగా ఈరోజు గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. జ్ఞానం , శ్రేయస్సు, అదృష్టానికి ప్రతీక అయిన గణేశుడి జన్మదినాన్ని ఈరోజు జరుపుకుంటారు. ఈరోజు నుంచి పది రోజుల పాటు గణేష్ ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రజలు తమ ఇళ్లలో మట్టి గణేశుడి విగ్రహాలను ప్రతిష్టించి పూజిస్తారు. సృష్టి, ప్రళయ చక్రానికి ప్రతీకగా గణేశుడి విగ్రహాలను జల వనరులలో నిమజ్జనం చేసే ప్రక్రియతో ఈ వేడుకలు ముగుస్తాయి.

**NSD**

**PREZ GANESH CHATURTI**

వినాయక చవితి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గణేశుడు జ్ఞానం , శ్రేయస్సు, శుభారంభాలకు ప్రతీక అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పండుగ మన జీవితాల్లోకి శక్తిని , జ్ఞానాన్ని సానుకూలతను తీసుకువస్తుందని అన్నారు.

**NSD**

**PM - GANESH CHATURTHI**

ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో నూతన శక్తిని , ఉత్సాహాన్ని నింపాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. గణేశుని ఆశీస్సులతో ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని, దేశం నిరంతర ప్రగతి పథంలో ముందుకు సాగాలని నరేంద్ర మోదీ ప్రార్థించారు.

**NSD**

**GOVT COAL**

2020 నుంచి ఇప్పటి వరకు 9 రాష్ట్రాల్లో 147 బొగ్గు బ్లాకులను వేలం వేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన వాణిజ్య బొగ్గు గనుల ద్వారా దేశానికి సుమారు 47 వేల 500 కోట్ల రూపాయల వార్షిక ఆదాయం సమకూరినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో కేటాయించిన వాణిజ్య గనుల ద్వారా వచ్చిన ఆదాయం సుమారు 3 వేల 90 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొంది. గత దశాబ్ద కాలంలో దేశంలో బొగ్గు బ్లాకుల కేటాయింపు ప్రక్రియలో గణనీయమైన మార్పు చోటుచేసుకుందని తెలిపింది. మొత్తం వేలం ప్రక్రియను పూర్తి పారదర్శకతను నిర్ధారించే విధంగా రూపొందించినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**IMD WEATHER**

గుజరాత్ లో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ , భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హర్యానా , చండీగఢ్, పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్రలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయతో సహా ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే నెలకొనే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తరాఖండ్ , ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, కేరళ, మాహేలలో రేపటి వరకు ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణ , బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ , సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు , మెరుపులు ఈదురు గాలులలో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**ARCHERY - WC FINAL**

ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్ లో భారత అగ్రశ్రేణి క్రీడాకారుడు ధీరజ్ బొమ్మదేవర స్వర్ణం గెలిచి తొలి భారత పురుష రికర్వ్ ఆర్చర్‌గా చరిత్ర సృష్టించాడు. మెక్సికోలోని సాల్టిల్లాలో జరిగిన ఉత్కంఠభరితమైన షూట్-ఆఫ్ లో జపాన్‌కు చెందిన నకానిషి జున్యాపై విజయం సాధించాడు.

ప్రపంచ నంబర్ 10 సైనిక క్రీడాకారుడైన ధీరజ్ , క్వార్టర్ ఫైనల్స్ , సెమీఫైనల్స్‌లో అద్భుత ప్రదర్శన చేసి , ఫైనల్స్ లో ప్రపంచ నంబర్ 20 క్రీడాకారుడు నకానిషిని 6-5 తేడాతో ఓడించాడు. కాగా , 2010లో ఎడిన్‌బర్గ్ లో కాంస్య పతకం సొంతం చేసుకున్న జయంత తాలూక్దార్ చివరిసారిగా ఈ పతకం సాధించిన పురుష రికర్వ్ ఆర్చర్. అంతకుముందు దుబాయ్‌లో జరిగిన 2007 ఎడిషన్‌లో, మహిళల వ్యక్తిగత టైటిల్‌ను గెలుచుకుని, ప్రపంచ కప్ ఫైనల్ లో స్వర్ణం సాధించిన ఏకైక భారతీయ క్రీడాకారిణిగా డోలా బెనర్జీ నిలిచారు.

**NSD**

**CRICKET WOMEN'S ASIA CUP**

దుబాయ్ వేదికగా నిన్న రాత్రి జరిగిన మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్ మ్యాచ్ లో భారత్, శ్రీలంకపై 72 పరుగుల తేడాతో విజయం సాధించి , 8వ సారి ఆసియా కప్ టైటిల్ ను కైవసం చేసుకుంది. వన్డే, టీ20 ఫార్మాట్లలో కలిపి ఆసియా కప్ ఫైనల్ లో శ్రీలంకపై భారత్‌కు ఇది 6వ విజయం. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన 129 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ తొలుత 5 వికెట్ల నష్టానికి 183 పరుగుల స్కోరును నమోదు చేసింది. అనంతరం భారత బౌలర్లు 19.4 ఓవర్లలో శ్రీలంకను 111 పరుగులకే ఆలౌట్ చేశారు.

**NSD**

**PREZ VP ASIA CUP**

మహిళల టీ20 ఆసియా కప్ ఛాంపియన్ షిప్ 2026 టైటిల్ ను కైవసం చేసుకున్న భారత జట్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి CP రాధాకృష్ణన్ లు అభినందనలు తెలిపారు. క్రీడాకారిణులు అద్భుతంగా రాణించి , టైటిల్ ను సొంతం చేసుకొని దేశానికి గర్వకారణంగా నిలిచారని రాష్ట్రపతి కొనియాడారు. దేశ యువతకు స్ఫూర్తిదాయకమైన ఈ జట్టు భవిష్యత్తులో మరెన్ని అధ్యాయాలను లిఖిస్తుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. అద్భుతమైన జట్టు కృషి, ప్రతిభ, దేశానికి అపారమైన గర్వాన్ని తెచ్చిపెట్టాయని ఉపరాష్ట్రపతి పేర్కొంటూ , క్రీడాకారుల భవిష్యత్ ప్రయత్నాలకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

**SHUKLA DP-I 14.09.2026**

**PREZ VP - INDIA ASIA CUP**

President Droupadi Murmu has congratulated all the members of Team India on winning Women's T20 Asia Cup Championship 2026. In a social media post, the President said that the players played superbly as a team throughout the tournament, winning all the matches and making the country proud. She said that these players are a source of great inspiration for the youth of the country. She also expressed confidence that the team will script many more inspiring chapters of success and excellence. Vice President C P Radhakrishnan also congratulated the team on lifting the Women's T20 Asia Cup for a record eighth time. He said that the team's unbeaten campaign, exceptional teamwork and unwavering determination throughout the tournament have brought immense pride to the nation. He also wished the players for their future endeavors.

**SAMARTH/0905 HRS**

**NEELAM DP-1 14.09.2026**

**SHAH- HINDI DIWAS**

Union Home Minister Amit Shah today said that the presence of multiple languages in India is the biggest strength of the country. Sharing a video message on Hindi Diwas today, he said that Hindi language is not the competitive language of any other language but an important connecting thread of national unity. He said that language plays an important role in getting free of colonial mindset and stressed that replacing British laws by Bharatiya Nyaya Sanhita, Bharatiya Nagarik Suraksha Sanhita and Bharatiya Sakshya Adhiniyam was not only exchange of words but the reestablishment of self pride. The Home Minister stated that under the leadership of Prime Minister Narendra Modi, Hindi and all the other languages are witnessing the golden period of technological development. Mr Shah highlighted that in the current time the AI tools are giving the opportunities for easy translation of Indian languages.

**BYTE AMIT SHAH**

Talking about the new education policy, Mr Shah said that the policy places mother tongue at the centre of education. He highlighted that in the current scenario studies in the streams of engineering, medical and others are taking place in multiple languages. He said that India's culture, yoga, ayurveda and others are reaching the world through the medium of language only. The Home Minister urged the youth to learn about their mother tongue and also urged the parents to use it during conversation at

their home. He also advised the citizens to not to feel ashamed while talking in their mother tongue. Mr Shah urged the citizens to resolve to make language the effective tool in the country's journey of Viksit Bharat.

**BYTE AMIT SHAH**

**<><>SAMARTH/DIPENDRA/1020 HRS**

**NEELAM DP-1 14.09.2026**

**RAJNATH - BRICS SUMMIT**

Defence Minister Rajnath Singh has congratulated Prime Minister Narendra Modi for the success of BRICS Summit 2026 in New Delhi saying that its success left an indelible mark on the global stage. He said that the signing of the landmark New Delhi Declaration is not just a document but is a statement of India's growing global influence under the leadership of Prime Minister Modi. The historic BRICS Summit has successfully concluded in New Delhi yesterday. In a social media post, the Minister said that under the visionary leadership of Mr Modi, India underlined Resilience, Innovation, Cooperation and Sustainability as its foremost priorities as BRICS Chair. He said, guided by these priorities, India has laid special emphasis on connecting BRICS cooperation directly with the common people. The Minister said, this inclusive and human-centric approach became the hallmark of BRICS Summit in New Delhi. He highlighted that India has put the Global South at the centre, not at the margins, championing a more inclusive, representative and balanced world order. Rooted in country's civilisational ethos of Vasudhaiv Kutumbkam, India has once again shown that leadership is not about having the loudest voice, but the strongest consensus.

**<><>DIPENDRA/1052**

**SHUKLA DP-I 14.09.2026**

**SHAH - HINDI DIWAS**

Union Home Minister Amit Shah has paid tributes to the citizens on the occasion of Hindi Diwas today. In a social post, Mr Shah said that Hindi is playing a vital role in strengthening public communication, good governance, and national integration. The Home Minister added that Hindi, which moves forward alongside all Indian languages, is now also becoming the language of technology and research. Mr Shah urged the citizens to resolve to empower all Indian languages, including Hindi. On the occasion he also paid respects to all the personalities who made contribution to enriching Hindi.

**SAMARTH/0828 HRS**

**NEELAM DP-1 14.09.2026**

**GOVT - COAL**

Government has said that 147 coal blocks have been auctioned across nine states since 2020. Coal Ministry said that it is projected to generate around 47 thousand 500 crore rupees in annual revenue and 4.9 lakh jobs. The Ministry said that in the last financial year, the total revenue generated from allocated commercial mines was about three thousand 90 crore rupees. Coal block allocation in the country has undergone a significant transformation over the past decade. The Ministry said that the entire auction process has been designed to ensure complete transparency. Bidding is conducted online in two stages through the MSTC platform, with bid documents decrypted and opened live in the presence of bidders.

**<><>DIPENDRA/1209**

**SHUKLA MP-II 14.09.2026**

**CRICKET-IND VS AFG**

In Men’s Cricket, India defeated Afghanistan by 7 wickets in the first T20 International at the Arun Jaitley Stadium in Delhi last night, taking a 1-0 lead in the three-match series. After India won the toss and chose to bowl first, Afghanistan struggled early and collapsed to 43 for 5. A strong 83-run partnership between Azmatullah Omarzai and Mohammad Nabi pushed Afghanistan's final score to 156 for 8 in 20 overs. For India, Arshdeep Singh picked up 3 wickets for 19 runs. India chased down the target comfortably, reaching 157 for 3 in just 13.4 overs with 38 balls left. Opener Abhishek Sharma was named Player of the Match for a blistering 82 runs off 32 balls, sharing a massive 121-run stand with Ishan Kishan. The remaining two matches of the series will be played at the same venue on Tuesday and Thursday.

**NET/0425**

**SHUKLA MP-II 14.09.2026**

**ARCHERY-WC FINAL**

Top-ranked India's Dhiraj Bommadevara scripted history by becoming the first Indian male recurve archer to win gold at the World Cup Final, edging Japan's Nakanishi Junya in a thrilling shoot-off at Saltilla in Mexico. The 25-year-old World No 10 Army man produced a dominant run, powering through the quarterfinals and semifinals before overcoming world

No. 20 Nakanishi 6-5 in a hard-fought five-setter. After a 5-5 tie, Dhiraj prevailed 10-9 in the shoot-off. He also ended a 16-year wait for an Indian male recurve archer to win a medal in this prestigious event. Jayanta Talukdar was the last male recurve archer to win a medal -- a bronze in Edinburgh 2010. Dola Banerjee remains the only other Indian to have won World Cup Final gold, claiming the women's individual title in the 2007 edition in Dubai.

**CB/SJA/PTI/0404**